క్లుప్తంగా

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రమేష్

నార్కట్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన గద్ద పాటి రమేష్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో నియామకపత్రం అందజేశారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నల్లగొండ టౌన్: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయనున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులంతా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కంటి వైద్యశిబిరం

శాలిగౌరారం: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలిగౌరారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ తెలిపారు. కంటి వైద్యశిబిరానికి వచ్చే వారు తమవెంట ఆధార్ కార్డ్ తెచ్చుకోవాలన్నారు.

విద్యార్థులకు షూ అందజేత

చిట్యాల: మండలంలోని వనిపాకల జెడ్పీహెచ్ఎస్‌లో 70 మంది విద్యార్థులకు చిట్యాల పట్టణానికి చెందిన డాక్టర్ రాచకొండ భాస్కరాచారి-శిరీష సుమారుగా ఇరవై ఐదు వేల రూపాయల విలువ గల షూ, సాక్స్‌లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బాణాల శ్రీనయాచారి ఆధ్వర్యంలో డాక్టర్ భాస్కరచారి-శిరీషలను ఉపాధ్యాయులు సన్మానించారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

కేతేపల్లి: గుడివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు మంగళవారం నుంచి నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 1న వరకు కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

గ్రామశాఖ అధ్యక్షుడిగా వెంకటయ్య

మర్రిగూడ: మండలంలోని కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జాల వెంకటయ్య నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ సోమవారం వెంకటయ్యకు నియామకపత్రం అందజేశారు.

మదర థెరిస్సా జయంతి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని మదర్ థెరిస్సా నిర్మల హృదయానంద భవనంలో సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ డయసిస్ రెవరెండ్ బిషప్ కరణం ధమన్ కుమార్ పాల్గొని ప్రథమ పూజా బలిని సమర్పించినారు. ఏఎస్పీ రాములునాయక్ పాల్గొని మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళులర్పించారు.

బెల్ట్ షాపులు రద్దుచేయాలి

చండూరు : బెల్ట్ షాపులను రద్దుచేసి గీత వృత్తిని కాపాడాలని గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని కోరారు. చండూరులో సోమవారం నిర్వహించిన గీతా పనివారల సంఘం మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

మాజీ ఉప సర్పంచ్ మృతి

నార్కట్‌పల్లి : సీసీపీఎం సీనియర్ నేత, నార్కట్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక రాంమల్లేష్(45) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఓ పర్యాయం వార్డు సభ్యుడిగా, మరోసారి ఉప సర్పంచ్‌గా ఆయన పని చేశారు.

అలరించిన గోపిక, శ్రీకృష్ణులు

'సాక్షి' ఆహ్వానానికి విశేష స్పందన వచ్చింది. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని చిన్నారులను గోపికలు, శ్రీ కృష్ణుడిగా అలంకరించి ఫొటోలను పంపించాలని తల్లిదండ్రులను కోరగా తమ బుజ్జాయిలను అందంగా ముస్తాబు చేసి వాట్సప్ చేశారు. చిన్నారులు అందమైన వేషధారణలో అలరించారు.

–సాక్షి నెట్‌వర్క్



జినుకుంట్ల విన్ని, లక్కీ, నల్లగొండ | అయాన్ష్‌రెడ్డి, జొన్నగడ్డలగూడెం



ప్రియాన్వి, నల్లగొండ | జశ్వాన్, నల్లగొండ | అఖిలేష్, పానగల్ | హాసిని, నల్లగొండ



నల్లగొండలో.. | రితిక్, కాంక్షశ్రీ, నల్లగొండ



అయాన్, నకిరేకల్ | మన్యు, నల్లగొండ | రశ్మికశ్రీ, ఆరాధ్యశ్రీ, మునుగోడు | శ్రేయాస్, నల్లగొండ | దేవాన్ష్, నల్లగొండ | శాన్విత్, నల్లగొండ | హన్విక, ఉరుమడ్ల | గడగోజు లోకేష్,సుహాస్, చెర్వుఅన్నారం | మిర్యాల ఆరాధ్య, నకిరేకల్ | హస్విక్ మోక్ష, నల్లగొండ



మన్విక్ మోక్ష, నల్లగొండ | అమేయ, నల్లగొండ | లక్ష్మీ శాస్త్ర, నల్లగొండ | చిన్ను, శరాణి, నకిరేకల్ | క్రిస్పి, నకిరేకల్ | రుత్విక్, నకిరేకల్ | ఆరాధ్య, నల్లగొండ | రుత్విక్, నల్లగొండ | జాన్విక, తానేదార్‌పల్లి | సిలోన్, నల్లగొండ



నమన్, నల్లగొండ | చరిత, నకిరేకల్ | శ్రీవాత్సవ్‌రెడ్డి, నకిరేకల్ | శ్రీ సిద్ధార్థ్, రిషిత, చండూరు | రుద్రాన్ష్, నల్లగొండ | రణధీర్, నల్లగొండ | నిశిత, అమ్మనబోలు | లెశాంత్, నల్లగొండ | సాత్విక, మునుగోడు | సహన, నల్లగొండ



ప్రణిత్య, నల్లగొండ | శాన్వి, నమశ్వి, కట్టంగూర్ | మేధస్వి, నల్లగొండ | హర్షానందన్, అన్నెపర్తి | అద్విక, దీక్షశ్రీ, నల్లగొండ | తమన్వి, అభిషిక్త్ భార్గవ్, నల్లగొండ | ఆరుషి, లులు, నల్లగొండ | రేయాన్ష్, నల్లగొండ | ఆధ్య, చందుపట్ల



అద్విక్, అధ్యాన్ష్, నకిరేకల్ | దేవాన్ష్, నార్కట్‌పల్లి | దీక్షితరెడ్డి, హర్షిత్, సుప్రిత్, శ్రీనగర్ కాలనీ | శ్రీకృతి, నల్లగొండ | తేజాస్, నల్లగొండ | బుర్ర సాయికార్తీక్ చిట్యాల | జెన్ని, నల్లగొండ | వశిష్ట కార్తికేయ అయిటిపాముల | శ్రీ కృష్ణుడి వేషధారణలో బాలుడు

పద్మశాలీ కాలనీలో వైద్యశిబిరం

సాక్షి ఎఫెక్ట్..

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 2వ వార్డు పద్మశాలీ కాలనీలో విషజ్వరాల ప్రబలుతున్న నేపథ్యంలో సోమవారం ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పక్షం రోజులుగా కాలనీలో విషజ్వరాల ప్రబలుతుండడంతో 'ఇంటింటికీ జ్వర పీడితులే..' అనే శీర్షికతో సోమవారం సాక్షి దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యాధికారులు స్పందించారు. నకిరేకల్ మండలంలోని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పద్మశాలీ కాలనీలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ యోగస్వీ, డాక్టర్ దివ్య.. జ్వరంతో ఉన్న వారికి వైద్య పరీక్షలు చేశారు. 55 మందిని పరీక్షించారు. వీరిలో 16 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. డెంగీ అనుమానంతో 16 మంది జ్వర బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయగా నెగిటివ్ వచ్చింది. జ్వరాలు అదుపులోకి వచ్చే వరకు వైద్యశిబిరం కొనసాగుతుందని హెచ్ఈఓ నర్సింహాచారి తెలిపారు. మంగళవారం మున్సిపల్ సిబ్బందితో పద్మశాలీ కాలనీలోని పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపడతామని తెలిపారు. మలేరియా యూనిట్ అధికారి యాసారపు రామకృష్ణ, ఎఎన్ఎం బి.విజయ, ఆశా కార్యకర్తలు రమాదేవి, పద్మ, రేణుకలు ఉన్నారు.



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని శ్రీ కృష్ణ ఆలయంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారెడ్డి అంజిరెడ్డి, కోశాధికారి కర్నె వరప్రసాద్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, సాయిశ్రీ సందీప్, కోటయ్య, పరమేష్, సత్తయ్య గౌడ్, నిర్మల, రజిత, వాణి, నాగ, కేసాని కవిత, అహల్య, రాణి, జయ తదితరులు పాల్గొన్నారు.

యాదవ భవనంలో...

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్, యాదయ్య, అల్లి వేణు యాదవ్, దాసరి యాదగిరి, బొల్లం వెంకటేశ్వర్లు, తరాల పరమేష్ యాదవ్, గోపాలకష్ణ, ఎల్పీ యాదవ్ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: పట్టణంలోని మునుగోడు రోడ్డు గోకుల్‌నగర్‌లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. రాముయాదవ్, నాగిరెడ్డి, సైదులు యాదవ్, శ్రీహరి, లింగస్వామి, వనం నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని మూసీరోడ్డులో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ ప్రారంభించారు. వేడుకల్లో కాంగ్రెస్ నేత దైద రవీందర్, మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమా రాణికృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్లు కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, గాజుల సుకన్య, చౌగోని రజితశ్రీనివాస్ పాల్గొన్నారు



నల్లగొండలోని శ్రీకృష్ణ ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

చిట్యాల: యాదవ సంఘం ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద గొల్ల జడల ఆదిమల్లయ్య యాదవ్ ఉట్లబోనంతో స్థానిక శివాలయం, శ్రీకనకదుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకనకదుర్గా ఆలయం ఎదురుగా యువత ఉట్లు కట్టారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, సారె గొల్ల ఆగు అశోక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, గుండెబోయిన సైదులు, బెల్లి సత్తయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కనుల పండగగా జరుపుకున్నారు. కేతేపల్లిలో నిర్వహించిన వేడుకల్లో శివాలయ కమిటీ అధ్యక్షుడు అలుగుబెల్లి కేశవరెడ్డి, ప్రతినిధులు అలుగుబెల్లి జోగిరెడ్డి, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, ఎస్.జేజయ్య, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : ఉట్లకు పూజలు చేస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

కట్టంగూర్ : మండలంలోని ముత్యాలమ్మగూడెం, కట్టంగూర్, చెర్వుఅన్నారం, మునుకుంట్ల, ఈదులూరుతోపాటు పలు గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను యాదవులు ఘనంగా జరుపుకున్నారు. గట్టిగొర్ల గంగరాజు, ముక్కాంల అశోక్, వెంకన్న, మధు, లింగస్వామి, మీలా వేణు, రమేష్, శంకర్‌ప్రసాద్, అంజయ్య తదితరులు ఉన్నారు.

మునుగోడు: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మునుగోడు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లోని ఆలయాల ఎదుట యాదవ సంఘం ఆధ్వర్యంలో యువకులు ఉట్లు కొట్టారు.



కేతేపల్లి : ఉట్లు కొడుతున్న గ్రామస్తులు



కట్టంగూర్ : ఉట్లు కొడుతున్న యాదవులు



మునుగోడు : ఉట్లు కొడుతున్న యువకులు

వినియోగంలోకి టాయిలెట్స్

సాక్షి ఎఫెక్ట్..

చిట్యాల: పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై సాక్షి దిన పత్రికలో సోమవారం 'నిర్వహణ లోపం..నిలిచిన సేవలు' కథనానికి ఆర్టీసీ అధికారులు స్పందించారు. చిట్యాల ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో కొన్ని రోజులుగా మూసి ఉన్న టాయిలెట్స్‌కు సోమవారం మరమ్మతులు చేపట్టారు. నిండిపోయిన టాయిలెట్స్‌ను ట్యాంకర్ల సహాయంతో ఖాళీ చేయించారు.

గ్రామస్తులకు అవగాహన

నల్లగొండ రూరల్: మాదక ద్రవ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు అన్నారు. నల్లగొండ మండలంలోని నర్సింగ్‌బట్లలో సోమవారం గ్రామస్తులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.

సీఎం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

నల్లగొండ టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఒక ఫౌండేషన్‌కు అప్పగించాలనే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసా, అద్దంకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.